# అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

- ఎద్దు, ఎవుసం తెల్వనోడు రేవంత్‌రెడ్డి
- పూటకో పార్టీ మార్చే కొమ్మూరికి బుద్ధి చెప్పాలి
- వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచేందుకే పింఛన్లు
- సీఎం కేసీఆర్ సంపద పెంచి, పంచుతుండు
- జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో పల్లా ఎన్నికల ప్రచారం



మర్మాములలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



సలాఖపూర్‌లో ప్రచారం చేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 24 : జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి తనను నిండు మనస్సుతో దీవించాలని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మద్దూరు మండలం లద్నూర్, మర్మాముల, ధర్మారం, సలాఖపూర్, రేబర్తి, వంగపల్లి, వల్లంపట్ల, గాగిళ్లాపూర్ గ్రామాల్లో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు డప్పు దరువులు, ఒగ్గుడోళ్లచప్పుళ్లు, కోలాటాల మధ్య బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంపద పెంచి, సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచిపెడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుబీమా తరహాలోనే భూమి లేని వాళ్లందరికీ కేసీఆర్ బీమా సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. మూడు గంటల కరెంట్ ఇస్తానంటున్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ కావాలో ప్రజలే నిర్ణయించాలన్నారు. రేవంత్‌రెడ్డికి ఎద్దు, ఎవుసం తెల్వదని విమర్శించారు. అర్హులందరికీ పింఛన్లు అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తనను ప్రజలు ఆశీర్వదిస్తే జనగామను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఆదివారం ఎమ్మెల్యేగా కొమ్మూరికి పేరు..**

ఆదివారం ఎమ్మెల్యేగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని అప్పట్లో ఇక్కడి ప్రజలు పిలిచేవారని తెలిపారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి తనపై అర్థరహిత విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఈ జనగామ బిడ్డనని, పక్కా లోకల్ క్యాండెట్‌నని తెలిపారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఊసరవెల్లిలా పూటకోపార్టీ మార్చి ప్రజల ముందుకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. కొమ్మూరి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నేను జనగామలోనే ఉండి అవసరమొచ్చినప్పుడు ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్ దగ్గర నిధులు తెచ్చి జనగామను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్మాములలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతీపరశురాములుగౌడ్ పల్లాను గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జల్లి సిద్ధయ్య, ధూళిమిట్ట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు జీడికంటి సుదర్శన్, ఊట్ల రవీందర్‌రెడ్డి, నాంపల్లి సవితాచంద్రశేఖర్, గంగి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, బొల్లు కృష్ణవేణీచంద్రహాళి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, గూళ్ల సత్యకళఆనందం, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జిలానీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా ఆరీఫ్, ముక్కెర తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మావెంకట్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, ఓయూ జేఏసీ నాయకుడు జంగిటి కమలాకర్, బీఆర్‌ఎస్‌వై మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పోగుల మమత, నాయకులు పుట్ట వెంకట్రమణారెడ్డి, బండి చంద్రయ్య, దుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి, నారోజు శ్రీనివాస్, సూర్న ఐలయ్య, మంద సుమన్, గడిపె అనిల్, బియ్య రమేశ్, నల్ల బాల్‌రెడ్డి, డాకూరి తిరుపతిరెడ్డి, పాకాల కిరణ్‌కుమార్, మాచర్ల రఘు, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, రాజు, లింగారెడ్డి, సార య్య, రామచంద్రారెడ్డి, సాయిలు, మహేశ్ పాల్గొన్నారు.

### 'పల్లా' సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 24 : ధూళిమిట్ట మండలం దుబ్బతండా, హనుమతండా గ్రామ పంచాయతీలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మద్దూరు మండలం సలాఖపూర్‌లో బీఆర్‌ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి ఆధ్వర్యంలో జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన జాటోత్ తిరుపతి, పాల్త్య మహేందర్, బానోత్ తిరుపతి, మోతీరామ్, ఇస్లావత్ లక్ష్మణ్, రాజేశ్, గుగులోత్ రవీందర్, భాస్కర్, మోహన్, జితేందర్, సీత్యా, భూక్యా రమేశ్, జుంకీలాల్, శ్రీకాంత్, శంకర్‌తోపాటు 50 మందికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మీసాగర్, సీనియర్ నాయకుడు దుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ లకావత్ సుజాతాశ్రీనివాస్, నాయకులు జాటోత్ రేణుకాఖల్‌రాం, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు రామోజీ, నర్సింహా, ధరావత్ సురేశ్ పాల్గొన్నారు.

**మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మద్దూరులోని జామై మసీదు వద్ద ప్రార్థనల అనంతరం బీఆర్‌ఎస్ నియోజకవర్గ మైనార్టీ ఇన్‌చార్జి ఖాజాఆరీఫ్‌తో కలిసి ముస్లింలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా, జమున తహజీబ్ మాదిరిగా తెలంగాణలో హిందూ, ముస్లింలు కలిసిమెలిసి ఉంటారని తెలిపారు. ఎన్నికల్లో ముస్లింలంతా బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి జనగామ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



మద్దూరు : పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# 'పల్లా'ను ప్రజలు ఆదరించాలి



చేర్యాల మున్సిపాలిటీలోని 5వ వార్డులో ప్రచారం చేస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 24 : బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని కోరుతూ పల్లా అనురాగ్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో కౌన్సిలర్ నరేందర్‌తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ముఖ్యనాయకులు, పార్టీ అభిమానులు, మహిళలను కలిసి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించడంతోపాటు పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధిస్తే చేర్యాల ప్రాంతానికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఇప్పటికే చేర్యాల ప్రజల చిరకాలవాంఛ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయించారని, ఎన్నికల కోడ్ కారణంగా జీవో విడుదల కాలేదని, ప్రభుత్వ ఏర్పాటు అనంతరం జీవో వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ టౌన్ ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్, నాయకులు సిద్ధులు, నారాయణ, బాలకృష్ణ, రాకేశ్, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం..**

కొమురవెల్లి, నవంబర్ 24 : బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని పార్టీ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నాడు. మండలంలోని మర్రిముచ్చాలలో ఎంపీపీ కీర్తనాకిషన్, సర్పంచ్ బొడిగం పద్మాకృష్టారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మర్రిముచ్చాలకు వచ్చిన పల్లా అనురాగ్‌రెడ్డి సమక్షంలో సీసీఎం, కాంగ్రెస్‌కు చెందని 20 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింగరావు, యూ త్ అధ్యక్షుడు రాజు, నాయకులు పాల్గొన్నారు.



చేర్యాల : పోతిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న జింకల పర్వతాలు, నాయకులు



కొమురవెల్లి : మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, ముస్లింలు

# ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు ఖాయం

శాసన మండలి మాజీ చీఫ్ విప్ బొడెకుంటి వెంకటేశ్వర్లు

చేర్యాల, నవంబర్ 24 : బీఆర్‌ఎస్ ప్రభంజనానికి ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని శాసన మండలి మాజీ చీఫ్ విప్ బొడెకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రతిపక్ష పార్టీల ప్రచారాలను పరిశీలించారు. అనంతరం చేర్యాల పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ 75 స్థానాల్లో విజయం సాధించనుందని, ఇందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జనగామ నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగరనుందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని చెప్పారు. కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గిపోతున్నదన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతిలో ఉంటే బాగుంటుందో ప్రజలు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, యూత్ నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య, బీఆర్‌ఎస్ టౌన్ సెక్రటరీ బూరగోని తిరుపతిగౌడ్, మాజీ సర్పంచ్ ఆరెల్ల పద్మాదేవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



చేర్యాల : సమావేవంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

### 'పల్లా'తో చేర్యాల సమగ్రాభివృద్ధి

చేర్యాల/కొమురవెల్లి, నవంబర్ 24 : జనగామ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డితోనే సాధ్యమని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు అన్నారు. శుక్రవారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ సతీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేర్యాల పరిధిలో ఆకునూరులో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. మరోవైపు కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా కావాలని, బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని కోరుతూ కొమురవెల్లి మండలం ఐనాపూర్ మసీద్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


यूनियन बैंक ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

**శ్రీ పడకంటి అంజయ్య (రుణగ్రహీత) నుండి** సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట శాఖకు** బకాయి రూ. **23,92,494.81** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **15.12.2023**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర **రూ. 35,46,900/-** మరియు బయానా: **రూ. 3,54,690/-**

**న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: శ్రీ పడకంటి అంజయ్య**కు చెందిన తెలంగాణ-502103, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, మమ్మయమ్మ టెంపుల్ దగ్గర, పారిపల్లి వీధి వద్దగల No. 6-1-63 (పాత), H.No. 6-1-69 (కొత్త) కలిగిన నివాస ఇంటి ఆస్తి యావత్తూ. భూమి విస్తీర్ణం 174.27 చ.గజాలు మరియు BUA ఆఫ్ 562 చ.అ. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 1168/2010).

**సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు & సేల్ డీడ్ ప్రకారం వాల్యుయేషన్ రిపోర్ట్:** ఉత్తరం: మంగలి పెంటయ్య మరియు బుక్క నాగయ్య ఇల్లు, దక్షిణం: కల్లెపు రాజయ్య ఇల్లు, తూర్పు: లేన్ మరియు రోడ్, పడమర: మంగలి బుచ్చయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం.

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిపిన తాకట్టు రుణభారాలు: తెలియవు**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

**తేది: 24.11.2023** — **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**

**ప్రదేశం: సిద్దిపేట** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.